

# చీకటి బ్రతుకులు

శివరాజగన్నాథరావు

ప్రభాత్ టాకీస్ దగ్గర పెద్దాపురం

చేంతాడంత క్యూ వుంది. క్యూలో చేరుతున్న వాళ్ళింకా చేరుతూనే ఉన్నారు. మధ్యలో కొందరు ఘర్షణ పడుతున్నారు, కొందరు చేతిగుడ్డలు తీసి మొహాలూ మెడలూ తుడుచుకుంటున్నారు కొందరు పాంటు జేబుల్లోంచి చేతులు తియ్యటం లేదు వెనకవాడు జేబు గాజేస్తాడని భయం-ఏమోమరి: హాలు గేటు దగ్గర కూడా ఇద్దరు యుద్ధం చేస్తున్నారు. నువ్వెంతంటే నువ్వెంతని గొంతులు చించుకుంటున్నారు. కలబడతున్నారు.

కాస్సేపాగి ఆ కొట్లాట చూద్దామా: అనుకున్నాడు పైడిగాడు చేతిలో గంపని చూసి ముందుకి అడుగువేశాడు. గోడల మీద రంగుల బొమ్మలు చూసి 'అయ్యో ఎంత బావున్నాయి, లోన సినిమా ఇంకెంత

బావుంటాదో!' అనుకున్నాడు బుర్ర గోక్కుంటూ.

రోడ్డంతా జనంతో, వాహనాలతో రద్దీ రద్దీగా ఉంది. ఖరీదైన బట్టల్లో బస్తాలంతేసి శరీరాల్ని కుక్కి, ఆయాన పడిపోతూ హడావడిగా పోతున్నద్దో జంట ఆవిడ చేతిలో సంచీ అంత పర్సుంది. ఆవిడలాగే దిట్టంగా.... హోటల్లో సర్వరు అంత ఎత్తునించి అతి లాఘవంగా కాఫీ గిన్నెలోంచి కప్పులోకి వొంపి, అదే లాఘవంతో కప్పుని టేబిల్ చివర కూచున్న ఆసామి దగ్గరికి ఒక్క తోపు తోశాడు. ఇంకో సర్వరు వీధి ద్వారం దగ్గరికి వచ్చి లుంగీ సర్దుకుని రెండు వేళ్ళు మూతిమీద నిలువుగా పెట్టి వేళ్ళ మధ్యనించి ఫర్లాంగు పొడుగున రోడ్డు మీదికి వూశాడు. ఆ తుంపరలు తన మీద చిందినాయ్యని వాణ్ని తిట్టుకున్నాడు పైడిగాడు. అద్దాల గోడలతో ఆధునికంగా కన్పిస్తున్న సెలూన్‌లోంచి 'రఫీ గొంతు' కత్తెర చప్పుడునీ.కటింగ్ చేస్తున్న వాళ్ళ సరదా కబుర్లనీ దాటి రోడ్డుమీదికి దూసుకు పోతోంది. మిఠాయి బండివాడు అర్జెంటుగా బండి దింపి మిఠాయి అప్పటి కప్పుడు మూగిన ఆరుగురికి విక్రయించేస్తుంటే నాలికతో పెదాలు తడుపు కున్నాడు పైడిగాడు. రివ్వు మంటూ బస్సొచ్చి ఆగింది. దాని కడుపులో మనుషులు గుసగుస లాడుతున్నారు.

కూరినంత మందిని కక్కిరి బస్సువాడు 'ధఢ్ బఢ్' మని బస్సు మీద కొట్టి 'రైట్ చెప్పేసేడు. ఒక్కసారి అందులోకి ఎక్కి ఎక్కడి కన్నా వెళ్ళాలనిపించింది పైడిగాడికి జ్ఞానం వచ్చి ఇలా రోడ్లమీద పడి తిరుగుతున్నప్పటినుంచి బస్సుల్ని చూస్తే వాటిలో ఎకి - ఎక్కడి కన్నా వెళ్ళాలనిపిస్తూంది వాడికి చాలా కోరికల్లాగే ఈ కోరిక కూడా గగన కుసుమమైపోయింది. గంపని చూసి నిట్టూర్చి, బస్సుపోతూ వదిలిన దుమ్ము కళ్ళలో పడితే కళ్ళు తుడుచుకొంటూ నడిచాడు.

నాగుపాము విషం ఎక్కినంత వేగంగా ఎండెక్కిపోతూంది. 'శానా పొద్దెక్కింది. ఇంక అటువంటివి సూడకూడదు' అనుకున్నాడు. గాలి ఓ సారి వీచి, అంతలో స్తంభించి మనుషుల్ని వల్లమాలిన బాధ పెడుతూంది. ప్రకృతి ఎలా వున్నా జీవకోటికి మరణ పర్యంతం ఏదో బాధ్యత ఆరాటం తప్పవు... నడుస్తున్నాడు, పైడిగాడు, రోడ్డు వారంట పెంటకుప్పల్ని చెత్తా చెదరాల్నీ పెద్ద చూపుల్తో వెదుకుతూ కోడికెక్కిరించి నట్టు కాళ్ళతో కెక్కిరిస్తూ. గంప వాడి కడుపులాగే ఖాళీగా ఉంది ఆకలితో కడుపు మండినట్టు మండుతూంది. రోడ్డు వాహనాల తాకిడికి రొదకి చెమట్లు కక్కుతున్నాడు పైడిగాడు. తిరిగిన అలుపుకి.

నిన్న రాత్రెప్పుడో తిన్న అన్నం. ఆకలేస్తుందంటే తల్లి పాకంతా "వెదికి అయిదు పైసలిచ్చింది." దాంతో తిన టానికి ఏమొస్తాది? వచ్చినా కడుపేం నిండుతాది?.... ఈ ఎదవెండకి ఒళ్ళు సిరసిర లాడుతున్నాది. నాలుగు పితుకులన్నా దొరక లేదు.... బేగి గంప నింపి పోతే సవుణ్ణు. గంపెడు పితుకు లేరి ఎత్తేగాని పజ్జరగదు. అయ్య పొయ్యి కెలక్కుంటే తన పేగుల్సిరి పోగులెడ బించదు —ఆకలీ. గంటలు లెక్కెట్టక అలా తిరుగడమే.

నిన్న ఎదురింటి గవిరిగోడు పిల్చినాడు "బిల్లంగోడు ఆడుకుందాం, రారా" అని. ఎల్లిపోతున్నంటే అయ్య ఎనకనించి రెక్కుచ్చుకుని 'అదెట్రా? ఆ గంప ఎత్తు కెళ్ళు! ఫో!" అంటూ బూతులు తిట్టి గంపిచ్చి పంపించేసేడు రోడ్డు మీదికి. గవిరి గోడు బిల్లంగోడు కర్రుచ్చుకొని సెంగు సెంగున పారిపోయేడు. అల్లయ్య ఆడినేటట్ను. పుస్తకాలు కొనిచ్చి బల్లో కెల్లమంటాడు. సాయింతరం ఆడుకోమంటాడు. మినుకుట్టు మీ దొచ్చిన డబ్బులన్నీ కొడుక్కిందే కర్చెడతాడు. గవిరిగోడు బడెగ్గొట్టి పొద్దుచేల ఆడుకున్నా అల్లయ్య సూసీ సూడకా వూరుకుంటాడు!

సిమ్మాద్రి రెండో గళాసు సదుంతున్నాడు గాని పేరుకే! ఆ దెప్పుడూ బరికెల్దం తను సూళ్లేదు. ఆడి జోబీల్నిండా రంగు రంగుల గోలీలుంటయ్యి! ఆ దెప్పుడు ఇద్దరు గుంటల్ని పెట్టుకుని గోలీలాడతానే వుంటాడు. మీ అయ్య నిన్నేటీ అనడేటి?' అనడిగితే "ఒప్పుడే నా బీపాలి పిన్న సెంకి కొడతాడంతే." అన్నాడు సిమ్మాద్రి నవ్వుతూ.

ఆలోచిస్తూ, పరాకుగా నడుస్తున్న పైడిగాడు పెంటకుప్ప దగ్గర పురుగు లేరుకు తింటున్న కోడిపెట్టని తన్నేశాడు. అది కొరకొరమంటూ అల్లంత దూరం ఎగిరి వెళ్ళి పడింది.

ఎంత గాలి వీచినా చిన్న చితుకవు వించటం లేదు.

అంతా గడ్డీ గాదరా.... మట్టీ మశానం.

అటు ఇటు చూస్తూ వులిక్కిపడి అటు విడిచిన బాణంలా దూసుకు పోయాడు.... ఒక్క నిమిషంలో, సగంలో పోయింది, ప్రాన్సు నాలిక పళ్ళ మధ్య కరచిపెట్టి వుసూరుమన్నాడు. మున్సిపాల్టీ లారీ రయ్యాన పోయింది! ఒక్క తొక్కు మిగల్చకుండా, ఆ రోడ్డూర్చి.... చెత్త దూగరా లారీలో వేసుకుని.... కాస్త ముందొస్తే ఆ దూగరలో ఎన్ని పితుకులు దొరుకునో!.... పైడిగాడు నోటి ముందు కూడు పడిపోయిన వాడిలా లాట్రీలో లక్షరూపాయలు ఒక్క నంబరులో తప్పిపోయిన వాడిలా పరీక్ష

ఫలితాల్లో తన నెంబరొక్కటే కనిపించని విద్యార్థిలా గిలగిల కొట్టుకు చింతించాడు.

పైన సూర్యుడు నిప్పుల్ని చెరిగి పోస్తూనే వున్నాడు బస్సులు, లారీల్లేపే దుమ్ము మేఘాల్లా మనుషుల్ని కమ్మేసి వూపిరి సలపనియ్యటం లేదు పంది సంతానంతో పైడు కాలవలో జలకాలాడుతూంది. అవి తన్మయత్వంతో పెట్టిన అరుస్తున్నాయి. గోచీ తప్ప ఒంటి మీద బట్టలేని నల్లని దృఢకాయుడొకడు బడి తెతో రెండు వందలికి వడ్డీ మీద తగిలించాడు అన్నీ గునగున ముందుకి కదిలాయి.

గంపలో మూడో రెండో పుల్లలున్నాయి. అవే మూల కొస్తాయి? తన ప్రాణానికి ఈ ముప్పిపాల్టి లారీ వొకటి దాపురించిపాయ-ఈ మధ్య అస్తమానం వొచ్చి రోడ్లూడ్చేస్తున్నాయి. దరంగా పెద్దగా దాదా ఇంట్లోంచి ప మనిషి తట్టతో తొక్కులు తెచ్చి వీధిలో పడంపేసి పోతోంది. లేడిపిల్లలా చెంగు చెంగున పరిగెత్తాడు. అంతలో ఆట్నించి మరో కుర్రాడు పైడిగాడి ఈడువాడు వాడి కంటే కాస్త బలంగా వున్నవాడు, అంత వేగంతోను వచ్చాడు. గంప పట్టుకుని.

కాళ్ళతో చేతుల్తో గబగబ ఆ నిప్పుని కెలుకుతున్నాడు పైడిగాడు. చిరకుల్ని ఆబగా, ఆత్రంగా ఏరుతున్నాడు. త్వర త్వరగా కొంపకి వెళ్ళిపోవాలన్న తొందరతో—ఆకల్ని తీర్చుకొనే ఆరాటంతో - తండ్రి ఆగ్రహాన్నించి తప్పించుకునే మెలకువతో-చురుకుదనాన్ని చిరుకలేకటంతో వినియోగిస్తూ-ఆ పనిలో నిమగ్నుడై వుండగా-వాడి చేతిమీద బల్లిగా చింత ముక్కలా వున్న చెయ్యి పడింది.

దిగ్గున-దెబ్బతిన్న పాములా లేచాడు పైడిగాడు,

''ఒర్రా నువ్వా?''

''నా పేరు గంగడని తెల్దా....ఒర్రా గీర్రా పేల మాక!''

పైకెగా చెయ్యి తోసేసి తన గంపలో పుల్లాపుడకా పడేస్తున్నాడు గంగడు, పైడిగాడి మనసు క్రోధంతో భగ్గుమంది.

''నాయినా అయ్యి.నువ్వెందు కంపలో ఒడేసుకుంటన్నావ్?''

''ఒల్లకో వేస్! నాయిట నాయి.... మల్లా పేలు, మక్కిరి సీగల్ను.''

''ఈట్ని సూసినానే ముందల్లా గెత్తు కొచ్చినాన్నా నా కొడకా! పైకి పేల మాక! అవతల చెయ్యి.''

''పోరా!''

కొబ్బరి పెంకులు....కొబ్బరి పీచు డొక్కలు... చెక్క పెట్టెదో పాడయిపోయిందని పారేసేరు....ఆ ముక్కలన్నీ....గంపలో మూడూ ఇంకా పుల్లా పుడకా నాలుగు రోదు పూటలు నిశ్చింతంగా కాల్చుకోవచ్చు. రెండ్రోజులు గంపట్టుకు తిరగక్కర్లేదు. అయ్యా పోరుండదు, ఇట్ట మొచ్చినకి నెగిసి....గోలీలే ఆడతాడో. బొంగోడే ఆడుకుంటాడో! తనిట్టంటే! ఈ ఎదవొకుడు దాపరించినాడేటి, శన్నాసిగ...

గంగడి గంపెగిర గొట్టేడు, చిందర వందరగా పడిన చినుకుల్ని తన గంపలోకి తోసేస్తుంటే—

వీపు దబ్బు మంది తూలాడు ముందుకి తలమీద తపాన్న పడింది దెబ్బ. అవమానంతో కళ్ళు సెగలు పొగలు కక్కింది. నిల్దొక్కుకుని లేచాడు కాలితో గంగడి గుండెమీద తన్నేడు కలియబడ్డారిద్దరూ బట్టలు చింపుకున్నారు. జుత్తు పీక్కున్నారు. గభీగభీ గుద్దుకున్నారు. చిమ్మినట్టు కొట్టుకున్నారు.

కొన వూపిరితో గంగడి చేతుల్లోంచి బైటపడ్డాడు పైడిగాడు, ఎముకలు పులిసిపోయాయి. ఒళ్లు చిమచిమ లాడుతూంది. చెవి పక్కన ఇంతెత్తుగ బొప్పి లేచింది ఏ చితుకులకోసం గంగడితో పేచీ తెచ్చుకున్నాడో....అవి దక్కనేలేదు, గంగడు గాయపడ్డాడు గాని వాడిబలం జయించింది. పైడిగాడి పౌరుషం తోక ముడుచుకుంది గంపనిండా చితుకులన్నీ వూర్చి వేసుకుని. పైడిగాడి పక్కన కాండ్రించి వూసి, గంగడు వెళ్ళిపోయాడు.

ఆకలి....అలసట....నుగ్గు నుగ్గయిన ఒళ్ళు....పైడిగాడు ఖాళీ గంప పట్టుకు బయలుదేరాడు. చేతకాని శౌర్యాన్ని తిట్లరూపాన తీర్చుకొంటూ నడిచాడింటికి.

ఇంటి ముందు మళ్ళా యుద్ధం అవుతుంది. అయ్యా అవతారం చూసి పైడిగాడు ఇంట్లోకి వెళ్ళడానికి సాహసించలేక ఆ మొదట్నున్న జామిచెట్టు వారనుంచుని చూడసాగాడు. నూకరాజు అరుస్తున్నాడు!


''మాటాడదేం, అది! నీల్ల డబ్బులు ఇచ్చినారా నేవా అంటే! ఏటే?''

''ఏమ్మాటాడతాదది? నువ్ సిగ్గెగ్గుల్లేకండా అట్టా నిల్దీస్తంటే'' అంది ఆదెమ్మ. మొగుడికేసి చురచుర చూస్తూ తల్లి తన తరపున మాటాడగానే నాగులికి పుట్టెడు ధైర్యం వచ్చింది దాంతో పాటు గొంతు వరకూ పౌరుషమూ వచ్చింది,


''తనెందుకియ్యాలి డబ్బులు?.... ఒక్కటా? రెండా? ముప్పయి రోజులూ భుజాలు పడిపోయేలా నీళ్ల బిందెల్తో మోస్తే....వొచ్చిన డబ్బులవి. పెతినెలా ఇలాగే నోరేట్టుకుని, అడల గొట్టి డబ్బు తీసేస్కుంటాడయ్యా అమ్మేదేనా అంటే సీటీల కంటాడు. ఒక్క మంచి కోకేనా కొనుకోక్క సీడు; ఎన్ని గమ్మత్తయిన కోకలు కడుతుంది! మొన్న పాంజేబులు సేయించుకున్నానని సూపించింది!....దాని కేటే దాని మొగుడు లారీ డయివోరు.



CONCRETE THRASHING FLOORS



GRAIN STORAGE BINS OR SILOS



LOW COST HOUSING

In all these and many more

KCP

# K. C. P. BRAND
# DURGA BRAND
# PORTLAND CEMENT

-RENOWNED FOR STRENGTH & STABILITY-

play a constructive role

*PLEASE WRITE TO US FOR FREE TECHNICAL ADVICE*

MANUFACTURED BY :

THE K. C. P. LTD.

(RAMAKRISHNA CEMENTS)

MACHERLA.

THE ANDHRA CEMENT Co., LTD.,

VIJAYAWADA.

ఏన్నీ ఏసాలయినా ఏస్తుంది. నీకూ పెల్లయి నీకూ అట్టాంటి మొగుడొస్తే నీ కష్టాలు గట్టెక్కుతాయి. అందకా మనకీ పాట్లు తప్ప'' వంది. అమ్మ. వారాలు గురించి చెబితే. అయ్య రిక్షాతొగి తెచ్చిన డబ్బులు కాస్తా తాగేసాడు. ఏటి సుక్కలా, తాదో ఏటేసేసాడో దేవుడు ఎరుక!'

"వావివ్వవు వావివ్వవు' అంది నాగులు గట్టిగా గొంతెత్తి. ఉద్రేకంతో.


నూకరాజు తూలుతూ వచ్చి దాని జుత్తు పట్టుకోబోయేడు. 'నంపేత్తా'' నంటూ ఆదెమ్మ వాళ్ళిద్దరికీ అడ్డం పడింది దాని మీద టపటప రెండు దెబ్బలు పడ్డాయి.

ఆదెమ్మ మొగుణ్ణి తిట్టడం మొదలెట్టింది. నూకరాజు మరో రెండు దెబ్బలు వేసాడు. అవరే జబ్బు మని పేమో కింద పడిపోయింది. రొప్పుతూనే - "మవ్.... మవ్ తెచ్చి దానికెట్టాల్సింది తోయ .... అది రెక్కలు ముక్కలు చేసే సుకని నాయుని రాళ్ల వంపాయిసుకుంటే.... నీకు .... నీకోమన్నా .... న్యాయం...." ఇంక మాటాడలేక వూరుకుంది.

"అమ్మో!'' అంటూ నాగులు తల్లి మీద పడి గొల్లుమంది.

నూకరాజు ఏడు వీధులి వినబడేంత నోరు పెట్టుకుని అరుస్తున్నాడు. పైడి తల్లి వచ్చి చొక్కా విప్పుకుంటూ "ఏటే మల్లా గొడవ'' అన్నాడు అక్కతో. పైడి తల్లి సినిమా హాల్లో టిక్కెట్టు చింపుతాడు. మాటాడటానికీ పండగలికీ తెల్లవార్లూ నిద్రమానుకుని కష్టపడ్డా హోలు యజమాని సరిగ్గా జీతం ఇవ్వడు. మరో చోట ఆ మాత్రం ప్రతిష్టం ముట్టదని అక్కడే కుదురుకుపోయాడు పైడి తల్లి. ఇంటికి రావడానికి కుదరక హోలు దగ్గరే ఓ హోటల్లో ఖాతాపెట్టేసేడు. వాడి ఖర్చు లన్నీ పోను మిగిలిందేదో తల్లి చేతిలో వేస్తాడు. అది కాస్తా పెళ్ళాన్ని తన్ని లాక్కుంటాడు నూకరాజు. వాడి తాగుడికి ఎక్కడ డబ్బూ చాలదు.

ఆదెమ్మ నెమ్మదిగా లేచి మళ్ళీ ఓపిక కూడ దీసుకుని నూకరాజుని తిట్టసాగింది! నూకరాజు కర్రతెచ్చాడు "నంపేత్తా'' నంటూ పైడి తల్లి అసలే పౌరుషంల్లావు! ఇద్దరూ గొంతులు చించుకున్నారు. కల బడలేదుగాని ఆ ఘర్షణ అంతదాకా వెళ్ళింది! ఆదెమ్మ మధ్య మధ్య మూంద్రించుకుని అరుస్తూంది. దాన్నోరు ఓచేత్తో మూసి, మరో చేత్తో పాకలోకి నడిపించుకు



వెళ్ళి నులకమంచం మీద కుదవేసింది నాగులు. ఆపిల్ల ప్రాణం విసిగిపోతూంది. నెల ముప్పయి రోజులూ తగువులే! ఏ రోజూ తేట మనసుతో నిద్రపోవటానికి లేదు.

"మన కొంపకేదో దెయ్యం పట్టుకుందొసే, అది లా పీడించుకు తింటున్నాదం దర్నీ. నాకపోతే ఒక్కనాడు ప్రాణాలకి సుకం నేదుగందా'' అని ఆదెమ్మ వాపోయింది.

"ఎక్కడుంది దెయ్యం! మనమే దెయ్యాలం.... దెయ్యాలేరే గాదిగొస్తాయేటి బుద్దీ గ్యానం నేకా. డబ్బు కక్కుర్తి నానయిపోయీ రేపు కుక్కలల్లే పోట్లాడు తూంటే .... మన్నిమించిన బుద్ధిలేని దెయ్యాలు ఎక్కడుంటాయి'' అంది నాగులు విసుగుతో కసితో అసహనంతో.

'ఇంకా కొంపలో వుండలేను. నత్తే రావుకి రేపు సెప్పేత్తాను. ఇంకిటుపైన నీసేత రోజూ బతిమాలించుకోను. నత్తే రావూ నువ్వడిగినట్టే నీ ఎంటపడి వొచ్చే త్తాను! ఏడకి తీసుకు పోతావో! ఈ గొడవలేవీ లేని సోటికెల్లి పోదాం. కడుపుకి కూడు నేకపోయినా ఫరవలేదు. గుండెకి దిగుహూ బాధా వొద్దు....'' తల్చుకుంటూ కూచుంది నాగులు.

పైడిగాడు చెట్టు కాడ్నించి చూశాడు! ద్రుళ్ళిపడ్డాడు. 'అమ్మో అమ్మ!! అనుకున్నాడు. అక్క అమ్మని లోపలికి తీసుకు పోయాక 'అమ్మయ్య!' అనుకున్నాడు. తండ్రీ అన్నా తగూలాట ఇప్పట్లో తెమిలేట్టులేదు. కడుపు కాలుతూంది. వొళ్ళు దెబ్బల్తో మంటగా వుంది. ఇంట్లో కెళ్ళి అన్నం తిని అమ్మచేత వొంటికి నూనె రాయించుకుని పడుకోవాల్నుంది కాని ఈలు కాదు! అయ్య మక్కలిరగదంతాడాయేలో!. గంపలో సూస్తే చిటుకుల్లేవు! మరికాస్తసేపు చూసి— నిస్పృహతో అడుగులో అడుగేస్తూ రోడ్డు మీదికి నడిచాడు.

నీరసం-నిరాశ-విసుగు-క్రోధం-కసి.

చెప్పలేనంత కసి చెప్పుకోలేని కసి తన మీద. తండ్రిమీద దిక్కుమాలిన గంపమీద—కొంపమీద—'నానింక ఆ దిక్కుమాల్న కొంపకెల్లనుగా కెల్లను' అనుకున్నాడు....పరిసరాలు అస్పష్టంగా అగుపిస్తున్నాయి. చెవులు బ్రద్దలయ్యే శబ్దం....వెయ్యి మెరుపులు! పైడిగాడి కిప్పుడు ఆకలి బాధలేదు. తండ్రి భయం లేదు. గంప మోతలేదు! ఏ బాదర బందీల్లేని చోటికి—సుదూర తీరాలకు - రెక్కలు కట్టుకు ఎగిరిపోయాడు. ◆

